

# ఆఖరి చూపు

'సరోజా...' బాలాత్రిపుర సుందరమ్మ మళ్ళీ పిలిచింది.

'ఇంకా కనిపించటంలేదు మామ్మా... నే చెప్తాగా కనిపించగానే ..' సరోజ దొడ్లో తులసి చెట్టు దగ్గర నిలబడి తలెత్తి ఆకాశం వంక మొహం చిట్లించుకుంటూ చూస్తోంది. కళ్ళు సగం తెరుస్తూ మూస్తోంది. మెడనెప్పిపుడుతోంది కాసేపు తలవంచుకుని నిలబడింది. కాని యీ లోపల కనిపిస్తాడేమోనని ఆదుర్దా. మళ్ళీ పైకి చూస్తోంది. విసుగుపుట్టి దొడ్డి గుమ్మం దగ్గర అరుగు మీదికి వచ్చి కూర్చుంది రెండు అరచేతులూ గడ్డం కింద పెట్టుకుని.

'పాపం మామ్మ యింట్లో అన్ని పనులు చేస్తుంది. అబ్బా ఎంత ఓపికో! నీ కెన్నేళ్ళు మామ్మా అంటే, డెబ్బై అయిదేళ్ళు వెళ్ళి నాయే మనమరాలా అంటూ నవ్వుతుంది. ఎంత పనిచేసినా విసుగులేదు. కోపం అసలే లేదు. అంత మంచి మామ్మను నాన్న కొడతాడెందుకు! మా అమ్మవుతే యెప్పుడు తిట్టిపోస్తూనే వుంటుంది. పైగా నేనేమన్నా అంటే నువ్వు చిన్నపిల్లవు నీకేం తెలీదు. నువ్వు నోరుమూసుకు కూర్చోమని నన్ను

ఇసుకపల్లి
లక్ష్మీనరసింహశాస్త్రి

గదమాయిస్తుంది. మరి నేనేం చేయ్యాలి.' తనలో తాను అనుకుంటూ, చప్పున లేచి నిలబడింది సరోజ, పైకి చూస్తూ.

ఆకాశం తెల్లగ కనిపిస్తోంది మళ్ళీ తులసీ చెట్టు దగ్గరకు వెళ్ళి నిలబడింది. అదే పనిగా పైకి చూస్తూ నిలబడేటప్పటికి తానూ గిర గిర తిరిగిపోతున్నట్లు,భూమి కూడా కదిలిపోతున్నట్లు అనిపించి, ప్రక్కనేవున్న స్తంభాన్ని పట్టుకుని గట్టిగా నిలబడింది.కాసేపటికి సర్దుకుంది.

మూడురోజుల పట్టీ కురుస్తున్న వానకు అంతా జలమయం అయిపోయింది. దొడ్లో బాదం చెట్టు మీద పెట్టిన కాకి గూళ్ళన్నీ తడిసి ముద్దయిపోయినాయి. ఆ గూళ్ళల్లో ఒకటి రెండు కాకి పిల్లలు నోళ్ళు విప్పి అరవటానికి తాపత్రయపడుతున్నాయి. కొబ్బరి మట్టలవుతే చాలా రాలి క్రిందపడ్డాయి.



అక్కడ బావి చుట్టూ చెత్తా చెదారం చేరుకుంది. ఈ గాలి వాన సామాన్య మైనది కాదు. నాలుగైదురోజుల పట్టి ముసురుపడుతూనే వుందిగాని యింత చేటుగాలివాన వస్తుందని యెవ్వరూ అనుకోలేదు పడమటి వైపు ప్రహరీ గోడ కూడా పూర్తిగా పడిపోయింది.పీటన్నింటిని వింతగా చూస్తూ సరోజ అక్కడే నిలబడింది. మధ్య మధ్య మొహం చిట్లిస్తూ ఆకాశం వంక చూస్తూనే వుంది.

సరోజా అంటూ మళ్ళీ పిలిచినట్లనిపించింది. వస్తున్నా మామ్మా అన్నది వెంటనే.

కాని యెవ్వరూ పిలిచినట్లు లేదే అని తనలో తాను అనుకుని చప్పున తూర్పు వైపు గదికిటికిలోంచి లోపలికి తొంగి చూసింది. మామ్మ పడుకునే వుంది అనుకుంది.

'పాపం మామ్మ. ఈ సారి మానాన్న కనక యేదైనా చేస్తే నేను ఊరుకునేది లేదు. మా అమ్మతో కూడా చెప్పేస్తాను. ఏమయినా సరే మామ్మను యెవరూ యేమీఅనటానికి వీల్లేదు.' కళ్ళు నలుస్తూ వెనక్కు తిరిగింది.

ఈసారి నిజంగానే పిలిచింది సరోజా అంటూ.

'మామ్మా! ఒక్క నిమిషం ఆగు తెరిపిస్తోంది... అదుగో తెల్లగా కనిపిస్తోంది ఆకాశం. నల్లటి మబ్బులు పారిపోతున్నాయి.' చప్పట్లు కొట్టుకుంటూ సంబర పడిపోతోంది సరోజ.

ఆమె మెల్లిగా గదిలోంచి రానేవచ్చింది

"మామ్మా నువ్వు లేవకు. పడిపోతావు. రెండు రోజులపట్టీ అన్నం తిన టం లేదుగా మరి..."

పిచ్చిపిల్ల మామ్మంటే ఎంత ప్రేమ ఇది ఎవరు చెబితే వస్తుంది అనుకుంది

"నాకేం ఫరవాలేదు. రెండురోజులు భోజనం చెయ్యకపోతే చచ్చిపోను...." ఆవేదనగా అన్నది.

"ఏమిటిమామ్మా నువ్వు కూడా అట్లాగే అంటావు. మా నాన్న అంటే మాత్రం నువ్వుకూడా అనుకోవాలా ఇప్పటినుంచి నిన్ను ఎవరు ఏమన్నా నేను ఊరుకునేది లేదు...." కచ్చితంగా అనేసింది.

"పిచ్చిదానా నా మూలాన నువ్వెందుకు దెబ్బలుతింటావే వాళ్ళ చేతుల్లో.... వాళ్ళచేత చేయిస్తున్నాడు. అనిపిస్తున్నాడు. అనుభవించాల్సిన కర్మ నాకుంటే వాళ్ళకు మంచిబుద్ధులు ఎందుకు పుడతాయి చెప్పు. నువ్వేమి అనకమ్మ నువ్వు వేళకి ఇంత అన్నంతిని బళ్ళోకి వెళ్ళు. నీ చదువేమిటో, నీ ఆటలేమిటో చూసుకో...." చాలా విరక్తిగా అన్నది.

"అవునుగాని... నువ్వుకూడా ఆకాశంలోకి చూడు...." సరోజ కళ్ళు పూర్తిగా తెరవలేక పోయింది.

ఆమెమనస్సు విలవిలలాడి పోయింది

ఇంతకీ తాను చేసిన తప్పేమిటో అర్థం కావటం లేదు. అంత తామసం అక్కసు తల్లిమీద చూపించకూడదే. వాడికి నామీద అంత ద్వేషం, కోపం ఎందుకు కలుగుతుందో అర్థం కావటం లేదు. అవును పెద్దదాన్నయి పోయాను. ఇప్పుడు నన్ను వెళ్లిపొమ్మంటే ఎక్కడికి వెళతాను, అయినా నాపనులు నేను చేసుకుంటూనే వున్నాను. కాస్తో కూస్తో

చంద్రగుప్త నాటక ప్రదర్శన జరుగుతోంది. బళ్ళారి రాఘవ చాణక్యుడుగా నటిస్తున్నారు. హఠాత్తుగా ఓ కుక్క స్టేజికి అడ్డంగా పరిగెత్తే సరికి జనమంతా ఘొల్లుమన్నారు. కానీ రాఘవ వెనుకా ముందూ ఆలోచించ కుండా "శునకమా! వచ్చితివా! రమ్ము! ఈ స్మశాన వాటిక నాదే కాదు! నీది కూడా!" అని సందర్భోచితంగా అనేసరికి ఆ కుక్క ప్రవేశించే దృశ్యం నాటకంలో నిజంగానే ఉందని ప్రేక్షకులు నమ్మి, నవ్వినందుకు సిగ్గు పడ్డారు.

---

ఇంట్లో చాకిరికూడా చేస్తున్నాను. ఇంకా నేనేం చెయ్యాలి. చావు, చావు ఇదేమాట నాకుమాత్రం ఈ బ్రతుకు బ్రతకాలని వుందా! ప్రతిరోజూ గొడవే. తిన్నతిండి నీరుకారి పోయేటట్లు ఆ తిట్లు యేమిటో. అయినా నాదేముంది. నా జీవితం అయి పోయింది. రేపో మాపో పిలుపు వస్తుంది వెళ్ళిపోతాను. ముందు ముందు కొడుకు కోడలు ఎట్లా వుంటారో ఏమో అని దిగులుగాను భయంగానూ వుంటోంది. అవేం రోగాలో కనీ వినీ ఎరుగను. మూడ్రోజులకోసారి డాక్టరమ్మ పరీక్ష చెయ్యటం మందులివ్వటం! వాడు చూడపోతే ఆఫీసునుంచి రాంగానే ఆపసోపాలు పడుతూ వెల్లికిలిగా మంచంమీద పడుకుంటాడు. ఈ వయసుల్లో వాళ్ళుండాల్సిన తీరేనా ఇది. తనలో తాను అనుకుంటోంది.

"మామ్మ!... కనిపించాడు," మొహం ఇంతచేసుకుని ఆమెను చుట్టేసింది సరోజ సంతోషం పట్టలేక పోతోంది

"చూడు మామ్మా చూడు మళ్లీమబ్బుల్లోకి వెళ్ళిపోతాడు...." సరోజ క్రింద నిలవటం లేదు.

ఆమె తల పైకెత్తి ఆకాశంలోకి చూసింది.

మబ్బులు విడిపడినాయి. నల్లమబ్బును చీల్చుకుంటూ సూర్యకిరణాలు, ఆమె కళ్ళల్లోకి సూటిగా గుచ్చుకున్నాయి.

రెండు చేతులు జోడించింది.

"సూర్యభగవానుడా రక్షించు నీ దర్శనం లేకుండా యేఒక్కరోజుకూడా మంచినీళ్ళు కూడా ముట్టుకోలేదు..." కళ్ళు మూసుకుని ఒక నిమిషంపాటు తనలో తాను ధ్యానం చేసుకుంది.

సరోజ కూడా ఆమె పక్కనే, కళ్ళు మూసుకుని భక్తి శ్రద్ధలతో నిలబడింది.

"అమ్మయ్య సూర్యుడు కనిపించాడుగా ఇంక భోంచెయ్యి..." అంటూ ఆమె చెయ్యి పట్టుకుని గబగబ లోపలికి తీసుకు వెళ్లింది.

ఆమె తటపటాయిస్తోంది లోపలికి వెళ్ళటానికి. మళ్లీ ఎక్కడ కొడుకు కోడలు చూస్తారో ఏం రాద్ధాంతం అవుతుందో అనుకుంటూనే 'నేవస్తాగా నన్ను వదిలిపెట్టు. నేను అన్నం తింటాగా' అన్నది బుజ్జగిస్తున్నట్టు,

'అట్టా కాదు నువ్వు నాతో రావాల్సిందే. నువ్వు అన్నం తింటూ వుంటే నేను ఎదురుగా కూర్చుని చూస్తూవుంటా' సరోజ పట్టు పట్టింది.

బెరుకుగానూ, భయంగానూ ఆమె మెల్లిగా వంటింట్లోకి నడిచింది.

"అబ్బా! అవునుమరి నేనుచిన్నప్పుడు వాణ్ణి కొట్టాగా దానికి ప్రతీకారం తీర్చు కుంటున్నాడు. కొడుకు చేతిలోపోతే నాకు పుణ్యమే. కాని వాడికి పాపం చుట్టు కుంటుంది. అబ్బా! వెన్నునెప్పి ఇంకా తగ్గలేదు....'

'ఏమిటి ఆలోచిస్తున్నావు...' సరోజ గబగబ పీట వేసింది. పక్కనే మర చెంబు గ్లాసు పెట్టింది: విస్తరికూడా తీసుకు వచ్చేసింది.

'మామ్మా అన్నం రెడీచేశాను. ఇహ నీదే ఆలస్యం....' తబ్బిబ్బులయి పోతోంది.

'చీర మార్చుకోనీ.... ఇప్పుడేవస్తా'

"అదిగో జాడీలో పచ్చడి వుంది వేసుకో. ఇదిగో పెరుగు రాచిప్ప తీసు కొచ్చి పెట్టేశా...'

'అదెందుకు తెచ్చావే మీ అమ్మచూస్తే

'నే చెప్తాగా మా అమ్మతో.... సూర్యుడు రెండు రోజులపట్టి కనిపించక పోయె నువ్వేమో అన్నం మానేశావు. నీ బాగా ఆకలేస్తుంది.... ఇవన్నీ తినాలి.... అన్నం, కూర, పప్పు అన్నీ ఇక్కడేవున్నాయి...' సరోజ అంటూనే వుంది.

ఆమె చేతిలో నీళ్ళు పోసుకుంటుం టే రాగి కడ్డీ అడ్డం వచ్చింది.

అన్నీ వలుచుకున్నారు. గొలుసు అడిగి తీసుకుంది. కోడలు బంగారపు గాజులు ఇచ్చేదాక ప్రాణం తీసేసింది. నాకీ రాగిముక్క పడేశారు.... సరోజకు మహా యావ. అన్నీ పసికడుతుంది. దీవి కొంటానికి నీదగ్గర బంగారం అంతా తీసుకున్నారు మామ్మా అన్నది పాపం. నా తిండి ఖర్చుకోసమని ఇంత బంగారం కావాలా నాకు మాత్రం తెలీదు ఆమె రెండు చేతులూ చూసుకుంది.

వంటింటిముందు హాలులో ఏదో అలి కిడి వినిపించి సరోజ బిత్తరపోయి ఏదో చెప్పబోతూ కూడా చప్పున ఆపేసింది.

ఆమెక్కూడా చాలా భయమూ వేసింది కోపమూ వచ్చింది.

విస్తట్లో అన్నం పెట్టుకుందన్న మాటేగాని తినబుద్ధి కావటం లేదు.

వాళ్ళిద్దరికీ కూడా ఒకటే భయం అమ్మానాన్నా వస్తున్నారేమోనని సరోజకు.

కొడుకు కోడలు చూస్తారేమోనని ఆమెకు.

మళ్ళీ చావిట్లో చప్పుడు ఏమీ విని పించలేదు.

మామ్మా! మా అమ్మానాన్న ఇప్పుడు రార్లే. గబగబ తినేసెయ్యి...' ధైర్యం చెప్పింది సరోజ

సరోజ మాటలకు ఆమె హృదయం నిండిపోయింది.

అప్పటికే సూర్యనారాయణ కమ లమ్మ హాలులోంచి వంటింట్లోకి వస్తూ, లోపల మాటలు విని, తలుపు చాటుగా నిలబడిపోయారు.

"అమ్మాయికి నూ రి పో య టం ఈ మధ్య యెక్కువయింది. మీరు గమ నించారో లేదో. దాన్ని మన మీదికి ఉసి కొల్పుతోంది... కాసేపు యిక్కడే వుందాం...." కమలమ్మ అన్న మాట లకు సూర్యనారాయణ కూడా తల వూపాడు.

"మామ్మా తినవే.... నువ్వు సూర్యు డికి దణ్ణం పెడుతున్నప్పుడు ఏమడి

"మా ఆవిడకు కొంచెంగా చెవుడు వచ్చినట్లుంది డాక్టర్‌గారూ!" చెప్పాడు ఓ మిడిల్ ఏజ్ భర్త.

"మరేం వర్రీకావద్దని చెప్పండామెకి! వయసొచ్చేస్తోంది కదా! మరి ఇలాంటి కాంప్లికేషన్స్ అన్నీ వస్తూంటాయ్!" అన్నాడు డాక్టరు.

"'వర్రీ కావొద్దన్న విషయం చెప్పగలను కానీ వయసొచ్చేస్తోంది.' అన్న ముక్క ఉంది చూడండి! అది మీరే ఆమెతో చెప్తే బాగుంటుంది సార్! కావాలంటే కొంచెం ఫీజ్ ఎక్కువ ఇస్తాను-" అన్నాడు భర్త భయంగా

---

గావు... ఆసక్తిగా ఆమె మొహంలోకి చూసింది సరోజ.

అసలు సూర్యభగవానుడికి ఎందుకు నమస్కారం చేస్తున్నానో చెపుతా విను. చిన్నప్పుడు మీ నాన్నకు పెద్దజబ్బు చేసింది. డాక్టర్లు ఏమీ లాభంలేదన్నారు అప్పుడు నేను దణ్ణం పెట్టుకున్నాను. మా అబ్బాయికి నయంచేయి నాయనా, నిన్ను చూడందే యేరోజు కూడా మంచి నీళ్ళు కూడా తీసుకోనని. అప్పటినుంచి యిన్నేళ్లూ కూడా ఆయనకు నమస్కారం చేసి అన్నం తింటున్నాను. ఇప్పుడు నా వ్రతం ఎందుకో తెలుసా! మీ నాన్నకు సద్బుద్ధి,ధైర్యం యివ్వమని, మీఅమ్మకు సుస్తులు నయం కావాలని, ఇవే నా కోరికలు.... మీ అన్నయ్య చూడబోతే అట్లా తయారవుతున్నాడుగా.... నేపడుతున్న నరకయాతన మీ అమ్మకు నాన్నకు రాకూడదని నిత్యమూ నేను ప్రార్థించేది వీటికోసమే... బరువుగా అన్నది. ఆమె గొంతులో జీర కూడా వచ్చింది.

"అంటే.... మా మామ్మ!.... మా అన్నయ్య పెద్దయిన తర్వాత, మా అమ్మను కొగలాడా.... బిక్క మొహం వేసుకుని కళ్ళనీళ్లు పెట్టుకుంది సరోజ.

"అలాంటివేమీ జరగకూడదనే కదమ్మా నేను సూర్యభగవానుడి ప్రార్థిస్తోంది.... ఎందుకూ భయం...." ఆమె ధైర్యం చెప్పటానికి ప్రయత్నించింది.

సరోజ వెక్కి వెక్కి ఏడుస్తోంది, ఏవేమిటో ఊహించుకుంటూ

"నువ్వు ఏడుస్తే నేను అన్నంతినను"

సరోజ గబగబ కళ్లు తుడుచుకుంది.

ఆమె చేతిలో అన్నం ముద్ద నోటిదాకా వచ్చేలోగానే, సూర్యనారాయణ, కమలమ్మ, గభాలున లోపలికి వచ్చేశారు

సరోజ త్రుళ్ళిపడింది.

ఆమె చేతిలో ముద్దను అప్రయత్నంగా విస్తట్లో పెట్టేసింది. కొడుకు కళ్ళల్లోకి చూసింది విస్మయంగా.

"అమ్మా!... క్షమించు... గద్గదంగా అన్నాడు సూర్యనారాయణ.

"అత్తయ్యా మీరు భోంచెయ్యండి.... కమలమ్మ కళ్లు అద్దుకుంటూ దగ్గరకు వెళ్ళింది.

మామ్మా!... అని బిగ్గరగా అరిచి సరోజ బాలాత్రిపురసుందరమ్మ మీద పడింది, భోరున ఏడుస్తూ O